ChimataMusic.com

Patha Patala Parnasala

# Site's 2nd Anniversary Editorial

by Srini Chimata

"అలలు చేతులు సాచేనని.. నురుగు నవ్వులు పూచేనని..

నింగి నేలను తాకేనని ఇపుడే తెలిసింది

పూలు గుసగుసలాడేనని.. జత గూడేనని..

గాలి ఈలలు వేసేనని.. సైగ చేసేనని.. అది ఈరోజే తెలిసింది!"

(పాట: పూలు గుసగుసలాడేనని; చిత్రం: శ్రీవారు-మావారు (1973);

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి; సంగీతం: జి.కె. వెంకటేష్; **Krishna Solos Section**)

చిమటమ్యూజిక్.కాం రెండో వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భాన నా మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు ఈ సైట్ శ్రోతలందరికి హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియచేసుకుంటున్నాను.

అప్పుడే రెండు సంవత్సరాలు ఇంత వేగంగా గడిచాయంటే నమ్మశక్యం కావడంలేదు. గత సంవత్సరం నుండి ఈ సైట్ ద్వారా ఎంతోమంది స్నేహితులు పరిచయం అయ్యారు.. మరెన్నో తీపి గురుతులు లభించాయి. సైట్ పాపులారిటి పరంగా చూస్తే ఈ ఒక్క సంవత్సరంలోనే శ్రోతలు దాదాపుగా 5, 6 రెట్లు పెరిగారు. Google search తప్ప ఈ సైట్‌కి వేరే ప్రచార సాధనాలు లేవు. అయినప్పటికీ కేవలం word of mouth ద్వారా తమ తమ మిత్రులకు, బంధువులకు ఈ సైట్ గురించి తెలియచేస్తూ సైట్ కు ఇంత ప్రాచుర్యం తెచ్చిన ఘనత ఖచ్చితంగా మీదే (శ్రోతలదే)!!

గత సంవత్సరం మాదిరిగానే సూర్య (పూర్తి పేరు: సూర్యనారాయణ గూడూరు) గారు నా వెన్నంటే ఉండి అరుదైన పాటల సేకరణలో తన అమూల్యమైన సమయాన్ని వెచ్చించి నేను గాని, మన శ్రోతలు గాని అడిగిన అరుదైన పాటలను చాలా తక్కువ వ్యవధిలో సేకరించి మన సైట్ ఉన్నతికి గణనీయంగా తోడ్పడ్డారు. గత 18 నెలలలో సుమారు 1800 పాటలు అప్‌లోడ్ చేయగా, అందులో దాదాపుగా 1400 పాటలు సూర్య గారు పంపారంటే ఈ సైట్ మీద ఆయనకున్న కమిట్‌మెంట్ తేటతెల్లమౌతుంది. అరుదైన పాటలను సైట్ మీద హోస్ట్ చేసే విషయంలో చాలామంది నన్ను డైరెక్ట్‌గా అభినందిస్తూ ఉంటారు. నేను సైట్ మొదలుపెట్టిన మొదట 6, 7 నెలలు పాటల సేకరణలో చాలా కష్టపడిన మాట వాస్తవం. కాని అప్పటినుండి సైట్ మీదకు వచ్చిన ప్రతి 10 పాటలలో సూర్య గారు పంపినవి 8 పాటలు ఉన్నాయంటే అతిశయోక్తి కానే కాదు. గత సంవత్సరం నుండి శాంతారాం గారు (బెంగుళూరు నుండి) కూడా దాదాపుగా 300 పాటల వరకు మన సైట్ కు అందించారు. వీరిద్దరూ నా నాడి స్పష్టంగా తెలిసిన వారు.

నేను అడిగిన పాటలే కాకుండా నాకు, మన సైట్ శ్రోతలకు ఏ పాటలు నచ్చుతాయో కూడా guess చేసి, వాటిని సేకరించి నాకు పంపుతున్నారు.

సైట్ మొదటి ఎడిటోరియల్ రాసే సమయానికి నాకింకా మన సైట్ శ్రోతల్లో మంచి రచనా పాటవాలు కలవారు తారసపడలేదు. ఈ సంవత్సరం (2007) మొదటి రోజున నిషిగంధ గారు రాసిన తొలి గెస్ట్ ఆర్టికల్ తో శుభారంభమై, నందకిషోర్ గారి రెండు ఆర్టికల్స్ తో, ఒకే ఒక్కసారి తళుక్కుమని మెరిసి మాయమైన హేమలతా వెంకటేశన్ గారు రాసిన ఇంకో ఆర్టికల్ తో మన "Editorials & Articles" పేజ్ కి నిండుతనం వచ్చింది. మీలో ఇంకా ఎవరికైనా మధుర గీతాల పైనగాని, రచయతలు/మ్యూజిక్ డైరెక్టర్లు/గాయకుల పైనగానీ మంచి ఆర్టికల్ రాయాలని ఉంటే, తప్పనిసరిగా నన్ను గానీ, సూర్యగారిని గానీ దయచేసి సంప్రదించండి.

సూర్య గారి తరువాత ఈ సైట్ డెవలప్‌మెంట్ లో ఇంకో ముఖ్యమైన వ్యక్తి తెరవెనుకే ఉండిపోయారు. ఆయన రమేష్ వడలి గారు (of andhrakichen.com). మొదట్లో మన సైట్ మీద పాటలన్నీ Windows media player తో ప్లే అయ్యేవి.. కాని కొంతమంది శ్రోతలకి ఆ ప్లేయర్ తో ప్రాబ్లెం ఉండటం వల్ల, రమేష్ గారు ప్రస్తుతం ఉన్న ఫ్లాష్ ప్లేయర్‌ని డెవలప్ చేశారు. అలానే సైట్ కు ముఖ్యమైన technical support అంతా ఆయనే ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా, కేవలం సైట్ మీద ఉన్న అభిమానంతో చేశారు. గత సంవత్సర కాలంలో మన సైట్ లో ఎన్నో కొత్త features తీసుకొచ్చాము. ఉదాహరణకి Search Feature, List of All Movies, List of All Songs, Music Directors' and Lyricists' names, ఇంకా స్పెషల్ లింక్స్ romantic, pathos, hushAru, Popular music direcors and movie directors మొదలైనవి.

సైట్ మొదలు పెట్టినప్పటినుండి చాలా మంది లిరిక్స్ కూడా పెట్టమని అడుగుతున్నారు. లిరిక్స్ పెట్టడానికి ముందు గీత రచయతల సమాచారం సేకరించాలనేది నా అభిప్రాయం. అసలు ఈ పాటల విషయసేకరణలో అన్నిటికన్నా చాలా క్లిష్టమైనది ఎవరు ఏ పాట రాశారు అనే విషయం. ఇది మ్యూజిక్ డైరెక్టర్ల పేర్లను సేకరించినంత సులభం కాదన్న విషయం మీ అందరికీ తెలిసినదే అందుకే దాన్ని మొన్నటి వరకు వాయిదా వేస్తూ వచ్చాను. గత 18 నెలలుగా మన సైట్ discussion board నుండి, prince db (db.princemahesh.com) నుండి చాలా మంది like-minded friends పరిచయం అయ్యారు. ఈ గీత రచయితల విషయంలో మన DB నుండి నందకిషోర్, హనుమాన్, కొండపల్లి సూర్యకుమార్ మరియు prince db నుండి జమదగ్ని, ఏజెంట్ 116, బాండ్, వజ్రాయుధం (DW), రాము, విజయ్, వెన్నెల మొదలైన వారు నాకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. లిరిక్స్ విషయంలో నిషిగంధ గారు అందిస్తున్న సహాయం గురించి ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తుంది.

నేను, నా మిత్రుడు సురేష్ మంత్రాల కలిసి మన సైట్ ఫాన్స్ తో నాలుగుసార్లు ( రెండుసార్లు సిలికాన్

వ్యాలీలోని మా ఇంట్లో, ఒకసారి శాక్రమెంటోలోని రమేష్ వడలి గారింట్లో, ఇంకోసారి హైదరాబాద్‌లోని కాకతీయ/షెరటాన్ హోటల్లో) గానా-భజానా కార్యక్రమం నిర్వహించడం ఒక మరువలేని అనుభూతి. **US** లో అయితే ఒక 7,8 ఫామిలీస్ సంవత్సరానికి కనీసం ఒకటి, రెండు సార్లు కలిసి **potluck, kids games** లాంటివి పెట్టుకుని, ఒక గానా-భజానా ప్రోగ్రాంని కూడా పెట్టుకుంటాము. ఈసారి ఆగస్ట్‌లోని నా ఇండియా ట్రిప్‌లో అక్కడ ఉన్న సైట్ అభిమానులతో ఇలాంటి **get-together** పెట్టాలని నేను, సురేష్ అనుకున్నాము. ఆగస్ట్ 5న హైదరాబాద్‌లో జరిగిన ఈ ప్రోగ్రాంకి చాలా మంది కేవలం ఇదే పని మీద వచ్చారంటే వాళ్ళకి, మన సైట్‌తో ఎంత అనుబంధం ఉందో చెప్పొచ్చు. ఉదాహరణకు, సూర్య గారు కొలంబో నుండి, మాగంటి రఘురాం గారు న్యూ ఢిల్లీ నుండి, ఏజెంట్ 116, నందకిషోర్ బెంగుళూరు నుండి, రాఘవ గారు విజయవాడ నుండి, మా కజిన్ రమేష్ విన్నకోట గుంటూర్ నుండి వచ్చారు. హైదరాబాద్ మీట్‌లో **Song Identification Game** తో, పరస్పర పరిచయాలతో, జోక్స్ తో గంటలు నిముషాల్లాగా గడిచాయంటే అతిశయోక్తి కాదు.

ఇంకొక ముఖ్యమైన విషయం, సూర్య గారు "మనతెలుగు" ఎడిటర్‌ని డెవలప్ చెయ్యడం. కేబుల్ బిజినెస్‌లో విదేశ పర్యటనలతో చాలా బిజీగా ఉంటూ కూడా, తన సమయాన్ని మన సైట్ కొరకు, ఇలాంటి అద్భుతమైన ఎడిటర్ కొరకు కేటాయించటం చూస్తుంటే, నాకు ఆయన పరిచయం చాలా గర్వకారణం అనిపిస్తుంది.

ఈ సైట్ మనందరి సమిష్టి కృషి ఇప్పటిలాగే ముందు ముందు కూడా మీ సహాయ సహకారాలను మాకు అందిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

జైహింద్!!

శ్రీనివాసరావు చిమట
సిలికాన్‌వ్యాలీ (Fremont), CA
10/31/2007